https://vijayamdaily.com
విజయం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / ఏప్రిల్ 04 / 2023
https://vijayamdaily.com



# మళ్లీ నేనే.. తగ్గేదేలే..

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన**

**అసలు ఎవరు నువ్వు? అంటూ గడల శ్రీనివాస్ పై మండిపడిన వనమా**

(కొత్తగూడెం/విజయంన్యూస్) తెలంగాణలోని కొత్తగూడెం ఎమ్మెల్యే టికెట్ మళ్లీ తనదేనని, తానే పోటీ చేస్తానని బల్లగుద్ది చెబుతున్నారు ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత వనమా వెంకటేశ్వర రావు.

కొత్తగూడెం ఎమ్మెల్యే టికెట్ కోసం ఇప్పటి నుంచే పోటీ మొదలైంది. అప్పటి వరకు గ్రౌండ్ లో కనిపించని వారి వివరాలను సేకరించి వారి కోసం ప్రత్యమ్నయ్నగా రెండు సిట్టింగ్ ఎమ్మెల్యే, పలువురు స్థానిక బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 2లో..



# టెన్త్ పేపర్ లీకేజీ దుర్మార్గం

- పేపర్ లీకేజీల వ్యవహారానికి నైతిక బాధ్యత ఎవరిది..?
- కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయడం లేదు
- మాజీ ఎంపీ పొంగులేటి డిమాండ్
- విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- వెంటనే బాధ్యులపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి 2లో..

# తెలంగాణాపై మళ్లీ కేంద్రం కక్ష

- మూడేళ్ళ గ్రాంట్లు రూ1350 కోట్లు నిలిపేసిన కేంద్రం 2లో..
- కేంద్రం పొంతనలేని సమాధానం
- అన్నింటా కేంద్రం వివక్షే
- కేంద్రం తీరుపై నామ నాగేశ్వరరావు మండిపాటు



# కేసీఆర్ పార్టీ గెలుచుడే ఉండది

- బీఆర్ఎస్ కు కాలం చెల్లే రోజులు వచ్చినయ్
- మూడోసారి అధికారంలోకి వచ్చేదే లేదు
- మాయమాటలు నమ్మెటోళ్ళసలే కారు తెలంగాణ ప్రజలు
- 60 ఏళ్లు కష్టపడి తెచ్చుకుంటే.. మస్తు పొగేసుకున్నది ఆ కుటుంబమే
- ప్రజల ఆదరాభిమానాలు నాకు శ్రీరామరక్ష
- ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల క్యాంపు కార్యాలయాల ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి

2లో..

# తెలంగాణ దేశానికే మోడల్

## కార్యకర్తలే బిఆర్ఎస్‌కు బలగం

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సత్తుపల్లి ఏప్రిల్ 3 (విజయం న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా వుండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని అన్నారు. 2లో..

# కేసీఆర్ పార్టీ గెలుచుడే ఉండది



**(అశ్వారావుపేట-విజయం న్యూస్):**
ఆరవై ఏళ్ల పోరాటం చేసి సంపాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎవరికీ న్యాయం చేకూరలేదని... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే ఉపయోగపడిందని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఎంతోమంది మేధావుల కృషి, నిరుద్యోగుల ఆత్మబలిదానాలు, ఎన్నో రాజకీయా పార్టీల పోరాటం, ఉద్యోగుల కష్టం ఫలితంగా తెలంగాణ సిద్ధించిందనే విషయం కల్వకుంట్ల కుటుంబం గుర్తెరగడం లేదన్నారు. మాయమాటలు, మభ్యమాటలు చెబుతూ రెండు సార్లు అధికారంలోకి వచ్చారన్నారు. ఎవరైనా ఒకసారి, రెండుసార్లు నమ్ముతారని సీఎం కేసీఆర్ మాటలను మూడోసారి తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, బీఆర్ఎస్ కు కాలం చెల్లే రోజులు వచ్చాయని విమర్శించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావు పేట మండలాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాల్లో పొంగులేటి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా.... పోడు పట్టాలు ఇప్పిస్తా.... మీ బిడ్డలకు ఉద్యోగం ఇప్పిస్తా అంటూ ఇలా ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చారని, మళ్లీ అవే మభ్యపు మాటలు చెప్పి మూడోసారి అధికారంలోకి వద్దామని చేసే ప్రయత్నాలకు తెలంగాణ ప్రజలు స్వస్తి చెబుతారని పేర్కొన్నారు. మాటలు తప్ప చేతలు లేని ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. సీఎం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. పదవి ఉన్నా లేకున్నా ఇంతలా తనని, తన వెంట నడిచే నాయకులను ఆదరిస్తున్న ప్రజలకు అన్నివేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ఇదే రకమైన ఆదరాభిమానాలు చిరకాలం ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగానే చివరి వరకు తన రాజకీయ ప్రయాణం ఉంటుందని ఈ సందర్భంగా మరోమారు పొంగులేటి స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. శుభకార్యక్రమాలకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, జారె ఆదినారాయణ తదితరులున్నారు.

# మళ్లి నేనే..తగ్గేదేలే

**మొదటి పేజీ తరువాయి..**
ఇవాళ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం పట్టణంలోని రామవరంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఉద్దేశించి కొత్తగూడెం ఘాటు వ్యాఖ్యలు చేశారు. “నాప్రాణం ఉన్నంత కాలం కొత్తగూడెం అభివృద్ధికి కృషి చేస్తా. కొత్తగూడెం పట్టణం సరిహద్దులు తెలియని వాళ్లు ఇక్కడకు వచ్చి డ్రామాలు చేస్తున్నారు. నీకు సొమ్ములు ఎక్కడి నుంచి వచ్చాయి? అసలు నీ సంగతి బట్టబయలు చేస్తాం. కొత్తగూడెం గడ్డలో పుట్టి పెరిగింది నేను.. అసలు ఎవరు నువ్వు, ఇక్కడ వార్డు మెంబెర్ స్థాయి నుంచి మంత్రి స్థాయి వరకు చేసింది నేను. మీ ఆటలు ఇక్కడ సాగవు అందరూ కొత్తగూడెం వస్తున్నారు. మేము ఏమైనా చెవులో పూలు పెట్టుకున్నామా? కొత్తగూడెం నుంచి మళ్లీ పోటీ చేసేది నేనే, కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో గెలిచేది నేనే” అని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేసిన ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు రాజకీయాల్లోకి వస్తున్నారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే.



# తెలంగాణ దేశానికే మోడల్

**మొదటి పేజీ తరువాయి..**
బిజెపి - కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. పేదలకు సాయం చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. పేదలు, రైతుల కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకుందాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి గడపగడపకు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కార్యకర్తలు ప్రమాదవ శాత్తు మృతి చెందితే రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్న దేశంలో ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. వ్యవసా య రంగానికి 24 గంటల కరెంటు, రైతులకు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు న్యూ ట్రిషన్ కిట్టు వంటి నగదు బదిలీ పథకాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తో పాటు మన ఊరు మనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షు లు పాల వెంకటరెడ్డి, జడ్పిటిసి సభ్యులు మారో జు సుమలత, జిల్లా డిఎస్ఎంఎస్ చైర్మన్ రాయ ల శేషగిరిరావు,ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వ రరావు, వైస్ ఎంపీపీ దొడ్డ శ్రీలక్ష్మి వెంకట కృష్ణారెడ్డి, బీరపల్లి సర్పంచ్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండలంలో వివిధ పంచా యతీల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణాపై మళ్లీ కేంద్రం కక్ష

**(న్యూఢిల్లీ, ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**
తెలంగాణకు రావాల్సిన యాన్యువల్ గ్రాంట్లు విడుదల విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరి స్తోందని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు కేంద్ర తీరు పట్ల తీవ్ర స్థాయిలో సోమవారం మండిపడ్డారు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన యాన్యువల్ గ్రాంట్ల విషయమై పార్లమెంట్లో తాను స్వయంగా ప్రస్తావించగా కేంద్ర ఆర్థిక మంత్రి ఇచ్చిన సమాధానం దారుణంగా ఉందన్నారు. తెలంగాణా కు కేంద్ర ప్రభుత్వం మూడేళ్ళ కు సంబంధించి ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున రూ.1350 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు.రాష్ట్రానికి గ్రాంట్లు విడుదల చేయకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తోందని నామ మండిపడ్డారు .ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 సెక్షన్ 94 (2) ప్రకారం ఈ నిధులు విడుదల చేయాల్సి ఉండగా కేంద్రం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు .2019 -20 ,2020 -21, 2022-23 సంవత్సరాలకు గాను గ్రాంట్లు విడుదల చేయలేదని నామ పేర్కొన్నారు.నీతి అయోగ్, కేంద్రం వద్ద ఉన్న వనరుల లభ్యత ఆధారంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించడం జరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెప్పడం పట్ల నామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అన్ని విషయాల్లోనూ కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష చూపిస్తోందని నామ ఆవేదన వ్యక్తం చేశారు .ఈ విషయమై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో పలుమార్లు స్వయంగా మాట్లాడడం జరిగిందని నామ తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం వెంటనే స్పందించి మూడు సంవత్సరాలకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1350 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నామ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకుంటే తెలంగాణ ప్రజలే రానున్నకాలంలో కేంద్రానికి తగిన గుణపాఠం చెబుతారని నామ స్పష్టం చేశారు.

# టెన్త్ పేపర్ లీకేజీ దుర్మార్గం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) :**
గ్రూప్ -1 పేపర్ లీకేజీ వ్యవహారం మరవకముందే టెన్త్ పేపర్ లీకేజీ ఘటన జరగడం దురదృష్టకరమని, ఇది చాలా బాధాకరమని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ పేపర్ లీకేజీల వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చింతకాని పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల జీవితాలను ఇబ్బందులోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సంఘటన జరిగినప్పుడల్లా కిందిస్థాయి సిబ్బందిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. పేపర్ లీకేజి జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రమత్తులో ఉందా..? అని ప్రశ్నించారు. గ్రూప్ వన్ పరీక్షలతో పాటు ఇతర జరిగిన పరీక్ష పేపర్లు లికేజీ కావడంతో విద్యార్థులు ఎంతటి ఒత్తిడిలోకి నెట్టివేయబడతారు..? ఎంత బాధపడతారో..? ప్రభుత్వానికి అర్థం కావడం లేదన్నారు. ఎంతో గోప్యంగా ఉంచాల్సిన విద్యార్థుల జీవిత గమనం పరీక్ష పేపర్లను అధికారులు సపోర్ట్ చేస్తూ పేపర్లను లికేజీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లో అర్థం కావడలేదన్నారు. ఉన్నతాధికారులతో పాటు దీనికి కారకులైన బాధ్యులపై చట్ట రీత్యా తీసుకోవాలని డిమాండ్ చేశారు. లీకేజీల వ్యవహారాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులకు సిట్ నోటీసులు జారీచేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే కారుకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలన్నారు.

# దొడ్డి కొమరయ్యకు నామ నాగేశ్వరరావు నివాళి

**పోరాట యోధులకు సముచిత గౌరవం**

**న్యూఢిల్లీ / ఖమ్మం ,ఏప్రిల్ 3(విజయంన్యూస్):** తెలంగాణలో భూ స్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో నివాలర్పించి, స్మరించుకున్నారు.దొడ్డి కొమరయ్య జయంతిని ఏప్రిల్ 3న అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాట యోధులకు సీఎం కేసీఆర్ సముచిత



గౌరవం కల్పించారని అన్నారు. దోపిడీ, అణచివేతలను కొమరయ్య సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అన్నారు.స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిర్లు ఊదారన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కొమరయ్య ప్రాణాలకు తెగించి ఉద్యమించారన్నారు. నిజాం సంస్థానంలో ప్రజలకు స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరు సల్పి వీర మరణం పొందరన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ...ప్రజల రక్షణ కోసం తుపాకీ తూటాలకు నేలకొరిగిన అరుణతార కొమరయ్య అని, తెలంగాణా విప్లవోద్యమంలో ఆయన చెరగని ముద్ర వేశారని నామ అన్నారు.సమ సమాజ నిర్మాణానికి విప్లవ జ్వాలై పరితపించారన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు పోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

## డీఈవో సోమశేఖర్ శర్మ

**కామేపల్లి ఏప్రిల్ 3(విజయం న్యూస్)**

కామేపల్లి మండల కేంద్రంలోని జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అకస్మికంగా సందర్శించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముచ్చర్ల జాస్తుపల్లి పరీక్షా కేంద్రాన్ని డిసిఈబి సెక్రెటరీ నారాయణ తనిఖీ చేశారు. ఎస్ఎస్సి 2023 పరీక్షలలో కామేపల్లి సెంటర్లో 187/187, ముచ్చర్ల సెంటర్లో 176/176 మొత్తం 363 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ కామేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ "సర్పంచ్"ల నిరసన



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలంలోని వైన్స్ షాపులో అడిగిన మద్యం లేకుండా, బెల్ట్ షాపుల్లో లభిస్తోందని, మద్యం షాపుల యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో కుమ్మక్కై అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటూ సామాన్య ప్రజలను పీడిస్తున్నారని తిరుమలాయపాలెం మండల సర్పంచులు సర్వసభ్య సమావేశంలో నిరసన వ్యక్తంచేశారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. మూడు నెలలకు ఒకసారి జరిగే జనరల్ బాడీ సమావేశానికి మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరై, గ్రామాలలోని సమస్యలపై చర్చించి తీర్మానం ద్వారా పరిష్కరించుకుంటారు. సమస్యలు,పరిష్కరించుకోవడానికి వేదికైన సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాల్సిన పలువురు అధికారులు డుమ్మా కొట్టగా ఎప్పటిలాగే వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు సైతం గౌరజరయ్యారు. వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి ఎమ్మార్పీ రేట్లకంటే అధిక ధరలకు అడ్డగోలుగా మద్యం విక్రయాలు జరుపుతున్నారని ఆ శాఖపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వైన్ షాపుల్లో అందుబాటులో ఉండాల్సిన మద్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని, బెల్ట్ షాపుల్లో ఎమ్మార్పీ ధరాలకంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారని ఆ శాఖ ఇంచార్జ్ ఎస్సై ఎం.సరిత పై సర్పులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏన్కూర్ మండలములో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

**ఏన్కూర్, ఏప్రిల్ 3(విజయం న్యూస్)**

ఏన్కూర్ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏన్కూర్ మండల పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలోకమ్మవారి కల్యాణ మంటపములో విద్యార్థులకు పిల్లల తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో చిరు ధాన్యాలు తో ఫుడ్ పెట్టడం జరిగింది చిరుధాన్యాలతో రక రకాల వంటకాల మండలము లోని అంగన్వాడీ టీచర్స్ రాగులతో లడ్డు జావ కొర్రలతో పాయసము, అండ్రు కొర్రల తో పాయసము తయారు చేసి తీసుక వచ్చారు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణీలకు చిరుధాన్యాలు వాడకం, పెరటి తోటల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి,పోషణ పక్వాడ ప్రతిజ్ఞ ను విద్యార్థులతో చేయించారు. మాట్లాడుతూ.. 2023 వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరం గా పరిగణించడం జరిగిందని, చిరుధాన్యాల వాడకం వల్ల మనిషికి కావలసిన పోషకాలను అందుతాయని చిరుధాన్యాలలో క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆకుకూరల్లో కూడా క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని, ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు, ఆకుకూర లు, పండ్లు ఉండేలాగా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలను హెచ్ బి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీటన్నిటి గురించి జిల్లా సంక్షేమధికారి సంధ్యారాణి మేడం గారు సీడీపీఓ దయామని మేడం గారు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ బాధవత్ బుజ్జి , ఎంపీడీఓ అశోక్ గారు మూడు మండలాల ఏన్కూపర్రు మండలము అంగన్వాడీ టీచర్స్ ఏన్కూర్ గ్రామ పంచాయంతి సెక్రటరీ గారు హెల్త్ సిబ్బంది పోషణబియాన్ బీసీ రమేష్ తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.




**ఖాళీల వివరాలు :**

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

**విలేకర్లు కావలెను**

www.epaper.vijayamdaily.com

విజయం — అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## సింగరేణి అధికారులు మా బాధలు ఆలోచించండి

**సత్తుపల్లి ఏప్రిల్ 3 (విజయం న్యూస్):**

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ ఎదురుగా జేవిఆర్ఓసి పరిధిలోని రైల్వే బొగ్గు లోడింగ్ ఏరియా సి ఎస్ పి నుంచి వెలుపడే డస్ట్ కాలుష్యాన్ని నివారించాలని సోమవారం కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ గ్రామ ప్రజలు రైల్వే ట్రాక్ పై కూర్చుని నిరసన కార్యక్రమం చేపట్టారు, సింగరేణి పిఓ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, సింగరేణి అధికారులకు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవటం లేదని మా ఫిర్యాదును సేకరించి పక్కన పెడుతున్నారని, ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి,శై లో బంకర్ల నుంచి వెలుపడే కాలుష్యాన్ని నివారించాలని, లేదా అంబేద్కర్ నగర్ కిష్టారం 350 కుటుంబాలకు తగిన పరిహారంతో పాటు వసతి కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని అంబేద్కర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజ్, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, బోలా నాగేశ్వరరావు, మారోజు శ్రీనివాసరావు, వాడపల్లి కోటేశ్వరరావు, వాడపల్లి కరుణాకర్, పిల్లి పేరయ్య,నక్క కుమారి, పాలకుర్తి సరోజినీ ,పాలకుర్తి రజిని, వేము చిట్టి పాప, బాగా నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## మౌనిక చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మట్టా

**సత్తుపల్లి ఏప్రిల్ 3 (విజయం న్యూస్):**

వేంసూర్ మండలం పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన చేపురి మౌనిక దశదిన కర్మకు హాజరై,ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన,ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,ఈ కార్యక్రమంలో ప్రముఖులు వంట్ల సుబ్బారావు,దొడ్డ శ్రీనివాసరావు,చెల్లు సతీష్,బోళ్ళ నర్సింహారావు,వంట్ల కృష్ణఅర్జునరావు,గెంటి శ్రీనివాసరావు, తోట పుల్లారావు,బోళ్ళ విశ్వేశ్వరరావు, చేపురి నాగరాజు, ఎం.డి ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రామదేవతలకు అభిషేకాలు

**ఏన్కూరు, ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో సోమవారం గ్రామ దేవతలకు అభిషేకాలు నిర్వహించారు. తొలుత గ్రామంలో వేద పండితులతో హెూమం కార్యక్రమం నిర్వహించి బొడ్రాయి, ముత్యాలమ్మ ఆంజనేయస్వామి, పెద్దమ్మతల్లి కి అభిషేకాలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్నటువంటి ఆచారాల ప్రకారం గ్రామ పెద్దలు, ప్రజలు అంతా కలిసి ఘనంగా పూజ నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి తొలి వేగుచుక్క దొడ్డి కొమరయ్య

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి ఏప్రిల్ 3(విజయం న్యూస్)**

భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరి విముక్తి కోసం, జాకీర్దారుల నైజాం నిరంకుశ పాలన విముక్తి కొరకు సాయుధ పోరాటంలో దొరల తూటాలకు నేలకొరిగిన మొట్టమొదటి అమరవీరుడు, తెలంగాణ నిర్మాణ తొలి వేగుచుక్క దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 96వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి దొడ్డి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు- బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో తెగింపుతో ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని ప్రస్తుత జనగామ జిల్లా కడవెండి గ్రామంలో ఒక సామాన్య గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించాడని తెలిపారు. ఆనాటి నిజాం పాలనలో పటేల్ పట్వారిల దుర్మార్గులతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి, దొరల పాలనతో విసిగిపోయిన దొడ్డి కొమరయ్య ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో గుతపల సంఘానికి అధ్యక్షత వహించి దొరల గడీల ముందు నుండి ఊరేగింపుగా వెళుతుంటే దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి, తల్లి జానకమ్మ ల అకృత్యాలకు వ్యతిరేకంగా నినదిస్తుంటే, రజాకార్లు జనం పైకి తుపాకీ కాల్పులు జరపడం జరిగింది. ఆ తుపాకి తూటాలకు ఎదురొడ్డి ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య నేలకొరిగి రక్తాక్షరాలతో లిఖించి తెలంగాణకు నాంది పలికాడని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా



చేయాలని, జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య జిల్లాగా నామకరణం చేయాలని, ట్యాంక్ బండపై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, చింతల పెద్ద వెంకయ్య, భానోత్ వీరనాగులు, గుగులోత్ కిషన్, మేకల మహేష్ బాబు, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ నగర అధ్యక్షులుగా శంకర్ నాయక్

### నియామక పత్రం అందజేసిన జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం నగర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా శంకర్ నాయక్ నియమితులు అయ్యారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లీ ఖర్జున్ కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాందీల ఆల్ ఇండియా ఆదివాసీ అధ్యక్షులు శివాజీ రావు మోగేజిల ఆదేశానుసారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమర్కలు నియమించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ దృష్టిలో పెట్టుకుంటుందని కష్ట పడే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు.గిరిజన పక్షాన గిరిజన సమస్యలపై పోరాడి ముందు ముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఆదివాసీ బిడ్డ గా వారి సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలని, భారత్ జోడో యాత్ర, హత్ సే హత్ యాత్ర స్ఫూర్తితో ఆదివాసీ తండాలో కాంగ్రెస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రాహుల్ గాంధీ సందేశం సిద్ధాంతం గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు చేరవేయలని సూచించారు. మోడీ, కేసీఆర్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ...తనపై నమ్మకముంచిన పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జగన్ లాల్ నాయక్, సీఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్కకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కు నగర కాంగ్రెస్ అధ్యక్షుల మహమ్మద్ జావేద్ కు, మాజీ పార్లమెంటు సభ్యురాలు రేణుకచౌదరి కి సంబాని చంద్ర శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో “దొడ్డి కొమురయ్య” జయంతి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్యకు సబ్ ఇన్స్పెక్టర్ వరాల శ్రీనివాస్ పూలమాలతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన దొడ్డి కొమురయ్య దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న దొడ్డి గట్టమ్మ, కొండయ్య దంపతులకు దొడ్డి కొమురయ్య జన్మించాడు, కొమురయ్య 16వ,ఏట 1944లో కొమురమ్మతో వివాహం జరిగిందని ఈ క్రమంలో పాలకుర్తి మండలం విసునూరు, ప్రాంతం జనగాం కేంద్రంగా 1943లో జరిగిన ఆంధ్రమహాపభలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడాలని ఉద్యమకారులు నిర్ణయించుకున్నారు, నైజాం సర్కారుకు వ్యతిరేకంగా ఉద్యమానికి ఊపిరి పోసినాడు. 1946 జులై 4న విసునూరు గ్రామం జనగాం లో వేలాది మంది ప్రజల మధ్య అంతిమయాత్ర జరిగిందని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతి ఏప్రిల్ 3న వర్ధంతి జులై 4న అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాఘవయ్య, రైటర్ వెంకటేశ్వర్లు, కిషన్, వీరస్వామి, హరికృష్ణ, ప్రసాద్, లక్ష్మి పాల్గొన్నారు..



# జోరుగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

- తెలంగాణ ఇచ్చి ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి మాజీమంత్రి సంభాని



**తల్లాడ ఏప్రిల్ 03 (విజయం న్యూస్)**

నియోజకవర్గంలో తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో 26వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలంలోని బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, రామచంద్రపురం, వెంకటరాముడు తండా గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ ని ప్రజలకు అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల గురించి వివరించారు. 500 లకే గ్యాస్ సిలిండర్. ఒకేసారి రైతు రుణమాఫీ 2 లక్షలు. రైతుబంధు ఎకరాకు రూ. 15 వేలకు పెంపు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ. భూమి లేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు. వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు. ఆసరా పించన్లు ప్రతి అర్హులైనవారందరికీ పింఛన్లు ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే 5000రూపాయలు , ప్రతి వికలాంగులకు 4000 రూపాయలు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు కుటుంబానికి 300 రోజులు మరియు రోజు వేతనం 250 తగ్గకుండా ఇస్తామని తెలియజేశారు. రాబోయే అన్ని ఎన్నికల్లో బిజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. హాథ్ సే హాథ్ యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి సత్యనారాయణ వెంకటగిరి గ్రామంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని, వారి యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, కిసాన్ సెల్ కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్, మండల ఎస్సీ సెల్ నాయకులు వెంకటేశ్వర్లు, మండల బిసి సెల్ నాయకులు రాఘువ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్లు అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రావు, దొబ్బా చంద్రం, వెంకటరామయ్య, భూషణం, శ్రీను, కేవీ నాయుడు, జమాల్, అంజి పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ సత్తుపల్లిలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించన మానవతారాయ్



**సత్తుపల్లి ఏప్రిల్ 3 (విజయం న్యూస్) :**

సత్తుపల్లి పోస్టాఫీసు సెంటర్ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి,వెను వెంటనే రాహుల్ గాంధీ ని ప్రభుత్వ బంగ్లా నుండి ఖాళీ చేయచటం అప్రజాస్వామికం అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సత్తుపల్లి నియోజకవర్గం లో ఎ.ఐ.సి.సి పిలుపు మేరకు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని సత్తుపల్లి కాంగ్రెస్ చేపట్టింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పట్ల నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ ప్రాధాన మంత్రి నరేంద్ర మోడీ కి లేఖలు రాసి సత్తుపల్లి పోస్టాఫీసు ముందు ఉన్న పోస్టల్ డబ్బాలో ఆ లేఖలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా మానవతా రాయ్ మాట్లాడతూ, అదాని అవినీతి పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చేయాలని రాహుల్ గాంధీ లోక్‌సభ లో మాట్లడితే తట్టుకోలేని మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి అదాని అవినీతి అంశాన్ని పక్కదారి పట్టించే కుట్రలు చేసిందన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ కి పెరిగిన ప్రజాదరణ చూసి ఓర్వలేని నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అణిచివేస్తే భారత ప్రజలు మోడీ ప్రభుత్వంపై తిరగబడతారని మానవతారాయ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సత్తుపల్లి మైనారిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఫజల్ రహ్మాన్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు, సత్తుపల్లి సోషల్ మీడియా సహ కన్వీనర్ ఎండి సమద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసల ఏడుకొండలు, చీళ్ళ నాగేశ్వరరావు, కొమ్మెపల్లి ఖలీల్, కొమ్మెపల్లి బాజీ, బచ్చు వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్, గుర్రాల దేవప్రియుడు, ముద్దు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత మృతి పార్టీకి తీరని లోటు

**కామేపల్లి ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లకావత్తు శివ అనారోగ్యంతో మృతి చెందారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారి పార్థివ దేహంపై కాంగ్రెస్పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా వారు, వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి, మనోధైర్యం కల్పించి, కాంగ్రెస్ పార్టీ శివ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు, వారు సర్పంచి కాలంలో తాళ్ల గూడెం గ్రామాన్ని, దివంగత నేత రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ప్రగతి పదములో నడిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి, జడ్పిటిసి సభ్యులు బానోతు వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి సర్పంచ్ లకావతు సునీత ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డిజగన్నాథ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,ఇల్లందు నియోజకవర్గకాంగ్రెస్ నాయకులుడాక్టర్ రవి,మద్దిని నరసింహారావు, జిల్లా బీసీల అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం నల్లమోతు వెంకట నరసయ్య, భూక్య లాలూ నాయక్ మాజీ సర్పంచ సపవాటు శంకర్ నల్లమోతు రవి, పెద్ద మల్లయ్య లకావత్తు మంగీలాల్, లకావత్ బాలాజి, రెడీయా తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూర్‌లో శివాజీ వర్ధంతి

**ఏన్కూర్, ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**

మండల బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఏన్కూర్ లో చత్రపతి శివాజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, రెంటపల్లి నారాయణ, బిక్షం, వెంకన్న, వీరభద్రం, రాము, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

**ఏన్కూర్, ఏప్రిల్ 3 (విజయం న్యూస్)**

ఏన్కూర్‌లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఏన్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు, ఏన్కూర్ లో 240 మంది విద్యార్థులు, తిమ్మారావుపేటలో 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. చీఫ్ సూపర్డెంట్‌గా గౌస్, శైల డిపార్ట్మెంట్ అధికారులుగా రామకృష్ణ, చక్రపాణిలు వ్యవహరిస్తున్నారు. ఈ రెండు కేంద్రాలను స్కాడ్ బృందం సభ్యులు రాములు తనిఖీ చేశారు.



## నిరుపేద యువకుడుని ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకోలు

### రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు.

**తల్లాడ ఏప్రిల్ 03 (విజయం న్యూస్)**

దయార్థ హృదయులు మానవతా దృక్పథంతో ఆదుకొని తమ కుమారుడికి ప్రాణభిక్ష పెట్టాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. నిరుపేద కుటుంబంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి రోడ్డు ప్రమాదం వారి జీవితాన్నే చిన్నాభిన్నం చేసింది. వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల నరేష్ అనే యువకుడు డిగ్రీ చదివాడు. ఆర్థిక పరిస్థితితో గత రెండేళ్లుగా ఇంటి వద్దనే ఉంటూ కూలి పనులకు వెళు న్నాడు. ఈ నేపథ్యంలో గత నెల మార్చి 31వ తేదీన పత్తి కొనుగోలు నిమిత్తం రోజువారీ కూలీకి వెళ్ళాడు. దీంతో పత్తిని లోడ్ చేసుకుని వస్తుండగా తల్లాడలోని వైరారోడ్డుకు వెళ్లే దారిలో ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో పత్తితో వస్తున్న వ్యాన్ ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ పై ఉన్న నరేష్ రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో అతనికి స్పృహ తప్పిపోయి బ్రెయిన్ పనిచేయడం లేదు. వెంటనే హుటాహుటీన అంబులెన్స్ ద్వారా ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. దీంతో తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో ఖమ్మంలోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నాలుగు రోజులు గడిచినప్పటికీ నేటివరకు స్పృహలోకి రాలేదు. చేతికి వచ్చిన కొడుకు కళ్ళముందే నిస్సయస్థితిలో ఉండటంతో ఆ తల్లిదండ్రుల రోదన వర్ణనాతీతంగా ఉంది. దయార్ధ హృదయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఆర్థికసాయం అందించి తమ కుమారుడికి ప్రాణదీక్ష పెట్టాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. సాయం అందించాలనుకునేవారు 8978115964 నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు